స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 134 | శుక్రవారం, అక్టోబర్ 2, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 134 | FRIDAY, OCTOBAR 2, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


ఎన్నికల కమిషన్ కార్యాలయం తగలబడిపోతది

- హైదరాబాద్‌లో మాత్రం మామూలుగా ఉండదు..
- ఓట్లు పునరుద్ధరించకుంటే ఊరుకోనేది లేదు
- దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు

2 లో..

## నా ఆస్తులు, మీ ఆస్తులపై బహిరంగ

# విచారణకు సిద్ధమా?

• సీఎంకి కేటీఆర్ సవాల్ • సిట్టింగ్ న్యాయమూర్తితో దర్యాప్తు జరపాలని డిమాండ్ • ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం • ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌లోకి చేరికలు • కేటీఆర్ ఆధ్వర్యంలో నాయకుల చేరిక



హైదరాబాద్, అక్టోబర్ 01 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తమ కుటుంబ ఆస్తులతో పాటు ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తులపై కూడా సుప్రీం కోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలపై స్పందించిన కేటీఆర్, వ్యాపారం చేయడం తప్పు కాదని పేర్కొన్నారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని, ప్రస్తుతం మూడు హోటళ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్లలో తన ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించానని చెప్పారు. ప్రజల ముందు అన్ని వివరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ ఆస్తులపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పరిశీలించాలని కేటీఆర్ అన్నారు. తమ ఆస్తులపై మాత్రమే కాకుండా ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తులపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. స్వతంత్ర దర్యాప్తు ద్వారా నిజానిజాలు వెలుగులోకి రావాలని అభిప్రాయపడ్డారు. రాజకీయ ఆరోపణలకు బదులుగా పారదర్శక విచారణ జరగాలని సూచించారు. సిరిసిల్ల పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చేనేత కార్మికుల సమస్యలను ప్రస్తావించకపోవడం నిరాశ కలిగించిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు తగిన సహాయం ప్రకటిస్తారని ఆశించామని, కానీ అలాంటి ప్రకటనలు వెలువడలేదని అన్నారు. స్థానిక సమస్యల కంటే రాజకీయ విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పక్షానిదేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు అయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. చేనేత కార్మికులు, రైతులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం ప్రస్తావిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే మిగతా 2లో..

## ఉద్యోగులకు

# దసరా కానుక!

## ఉద్యోగులకు 2 డీఏలు చెల్లింపునకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

• డీఏ బకాయిలు మాత్రం వాయిదాల్లో చెల్లింపు.. • ప్రభుత్వంపై ఏటా 2,500 కోట్ల రూపాయల భారం • రాష్ట్రంలో 235 మండలాల్లో కరువు పరిస్థితులు.. • ఎల్‌నినోపై త్వరలో క్యాబినెట్ కమిటీ సమావేశం, నివేదిక • అఖిలపక్షం సలహాలూ స్వీకరించాలని నిర్ణయం.. • పెరిగిన విద్యుత్తు డిమాండ్.. 7,800 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు • కోహెడ పండ్ల మార్కెట్‌కు రూ.650 కోట్లు.. • జలయజ్ఞం నాటి 10 సాగునీటి ప్రాజెక్టుల రద్దు • రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు.. • మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి వెల్లడి



హైదరాబాద్, అక్టోబరు 1 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా కానుకగా రెండు కరువు భత్యాల (డీఏ)ను ప్రకటించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటిని విడుదల చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండింటి బకాయిలను వాయిదాల్లో చెల్లిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా సాగింది. సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరు చేయడానికి అంగీకరించారని తెలిపారు. దీంతో ఏటా రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2500 కోట్ల భారం పడుతుందని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల్లో పాల్పంచుకుంటున్న ఉద్యోగులు, వారి కుటుంబాలు కూడా సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ డీఏలను ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌నినో పరిస్థితులపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ వానాకాలంలో 17 శాతం వర్షపాతం లోటు ఉందని నిర్ధారించారు. బుధవారంతో నైరుతి రుతుపవనాల కాలం కూడా ముగిసిన నేపథ్యంలో రాష్ట్రంలో 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తేల్చారు. పంటలకే కాకుండా తాగునీటికి కూడా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అంచనాకు వచ్చారు. కరువు ప్రాంతాల్లో మిగతా 2లో..



## చెక్‌పవర్‌పై ప్రభుత్వం

# కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 1 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలోని గ్రామ పంచాయతీల్లో చెక్ పవర్ విషయంలో జరుగుతున్న ఘర్షణకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న జాప్యానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య విభేదాల కారణంగా చెక్కులపై సంతకాలు ఆలస్యం కావడం.. ఇలా జరగడం వల్ల అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో పడుతున్న పరిస్థితిని నివారించేందుకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. పంచాయతీల్లో చెక్కుల మిగతా 2లో..

## అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

- బీజేపీ ఆపరేషన్ తెలంగాణకు ప్రణాళిక
- వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు
- కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోన్న కమల దళం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకూ సంసిద్ధమైన బీజేపీ
- రాష్ట్రంలో కేంద్ర మంత్రుల వరుస పర్య టనలు

2 లో..

## తీర్పు వచ్చే వరకూ..

# ఉప ఎన్నిక వద్దు

• 'ఖైరతాబాద్'పై ఈసీకి హైకోర్టు ఆదేశం • విజయారెడ్డి పిటిషన్‌తో అనూహ్య మలుపు • దానం నాగేందర్ గెలుపును సవాల్ చేస్తూ 2024లో విజయారెడ్డి ఎన్నికల పిటిషన్ • దానిపై తీర్పు వెలువడేంత వరకూ ప్రస్తుత ఉప ఎన్నిక జరపవద్దని తాజాగా విజ్ఞప్తి • దానం అనర్హుడని తీర్పు వస్తే తానే ఎమ్మెల్యే అవుతానని వెల్లడి • అఫిడవిట్ దాఖలు చేయండి.. • ఎన్నికల సంఘానికి న్యాయస్థానం ఆదేశం • ఈ నెల 6కు విచారణ వాయిదా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):



రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి కలిగిస్తున్న ఖైరతాబాద్ ఉపఎన్నిక వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికైన దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా దివంగత నేత పీ జనార్ధన్‌రెడ్డి కుమార్తె పీ విజయారెడ్డి గతంలో దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకూ ఉపఎన్నిక నిర్వహించడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సంఘం (ఈసీ) తరపు న్యాయవాది కూడా దీనికి ప్రాథమికంగా అంగీకరించారు. ఈమేరకు, తీర్పు వెలువడేవరకూ ఉపఎన్నిక నిర్వహించబోమంటూ ఈసీ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ మారినట్లు నిరూపణ కావడంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఫిరాయింపుల చట్టం ప్రకారం పదవి కోల్పోయిన విషయం తెలిసిందే. ఫలితంగా ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో విజయారెడ్డి పిటిషన్‌తో ఒక్కసారిగా ఈ ప్రక్రియకు బ్రేక్ పడినట్లయింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన విజయారెడ్డి రెండోస్థానంలో నిలిచారు. ఎన్నికల ఫలితంపై విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల అఫిడవిట్, ఫారం-26లో దానం నాగేందర్ తప్పుడు వివరాలు ఇచ్చారని, వాస్తవాలు దాచిపెట్టారని.. ఆయనను అనర్హుడిగా ప్రకటించి, రెండోస్థానంలో నిలిచిన తనను ఎమ్మెల్యేగా మిగతా 2లో..



# జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ టాప్

- సెప్టెంబరులో ఏకంగా 18 శాతం వృద్ధి నమోదు
- ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లోనూ అంతే శాతం వృద్ధి
- గుజరాత్ కర్ణాటక మహారాష్ట్ర
- అన్ని రకాల రాష్ట్ర పన్నుల రాబడిలో వృద్ధి
- ఈ 6 నెలల్లో పన్నుల రాబడి రూ.44,372 కోట్లు

హైదరాబాద్, అక్టోబరు 1 (వార్త వేదిక సూర్య):

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో మన రాష్ట్రం మరోసారి రికార్డు సృష్టించింది. దేశంలోనే అత్యధిక జీఎస్టీ వసూళ్లు జరిగిన రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్ కూడా తెలంగాణతో సరిసమానంగా వృద్ధిని నమోదు చేశాయి. ఈ మూడు రాష్ట్రాలు సెప్టెంబరు జీఎస్టీ వసూళ్లలో ఏకంగా 18 శాతం వృద్ధిని సాధించాయి. దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి శాతం కావడం గమనార్హం. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సెప్టెంబరు నెలకు సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను గురువారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. 2025 సెప్టెంబరులో రాష్ట్రం నుంచి రూ.4,512 కోట్ల జీఎస్టీ వసూలైంది. ఈ సెప్టెంబరులో రూ.5,327 కోట్లు వసూలయ్యాయి. అంటే వృద్ధిరేటు 18శాతం! ఇది జాతీయ సగటు వృద్ధి అయిన 10 శాతం కంటే చాలా ఎక్కువ. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ, పంజాబ్, మిగతా 2లో..



# రియల్ హీరో..

• 174 మంది ప్రాణాలకు రక్షకుడిగా నిలిచిన భారతీయుడు • ప్రాణాలకు తెగించి ప్రయాణికులను కాపాడిన భారత కెప్టెన్ • విమాన భద్రత కోసం అసాధారణ ధైర్యసాహసం • విపత్తును విజయంగా మార్చిన విమాన సారథి • దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న స్మిత్ మచ్చర్ • పైలట్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసలు

న్యూఢిల్లీ: అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అపూర్వ ధైర్యసాహసం ప్రదర్శించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్ దేశవ్యాప్తంగా ప్ర శంసలు అందుకుంటున్నారు. విమాన ప్రయాణం మధ్యలో కాక్‌పిట్‌లోనే తోటి పైలట్ కత్తితో దాడి చేసి విమానాన్ని ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నం చేసినప్పటికీ, తీవ్ర గాయాలను లెక్కచే యకుండా ఆయన చూపిన మిగతా 2లో..

## యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

• ప్రతి ఉద్యోగి పేదల ఆవేదనను అర్థం చేసుకోవాలి సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల లక్ష్యం ఢిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని



న్యూఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 134 శుక్రవారం 2 అక్టోబర్, 2026

# రియల్ హీరో..

(మొదటి పేజీ తరువాయి)

సమయస్ఫూర్తి, ధైర్యం ఒక పెద్ద ప్రమాదాన్ని నివారించిందని అధికారులు తెలిపారు. విమాన భద్రతకు ముప్పు ఏర్పడిన ఆ సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అత్యంత చాకచక్యంగా పరిస్థితిని అదుపు లోకి తీసుకొచ్చారు. ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ తన బాధ్యతను విస్మరించకుండా విమాన నియంత్రణను కొనసాగించి ప్రయాణికులందరినీ సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చర్యల వల్ల పెద్ద విషాదం తప్పిందని విమానయాన రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసల వెల్లువ కొనసాగుతోంది. సామాజిక మాధ్యమాలు, ప్రజా వేదికల్లో ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, సంకల్పబలం ఎలా ఉండాలో ఆయన నిరూపించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా కెప్టెన్ స్మిత్ మచ్చర్ సేవలను ప్రశంసించారు. ప్రపంచమంతా ఆయనను చూసి గర్విస్తోందని, క్లిష్ట సమయంలో చూపిన సహనం, ధైర్యం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని దేశ ప్రజలు ప్రార్థించాలని కూడా పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో భద్రత అత్యంత ముఖ్యమని మరోసారి ఈ ఘటన స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితుల్లో తీసుకునే సరైన నిర్ణయాలు వందలాది మంది ప్రాణాలను రక్షించగలవని కెప్టెన్ స్మిత్ మచ్చర్ చర్యలు చూపించాయి. ఆయన ధైర్యసాహసాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని విమానయాన రంగ వర్గాలు పేర్కొంటున్నాయి. తీవ్ర గాయాలను ఎదుర్కొంటూనే విధి నిర్వహణలో వెనుకడుగు వేయకుండా 174 మంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. ఆయన చూపిన సేవాభావం, సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు దేశ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పైలట్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసలు**

ఫ్లై దుబాయ్ విమాన పైలట్ స్మిత్ మచ్చర్ చూపిన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆయన ప్రదర్శించిన అంకితభావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించిన తీరు అందరి ప్రశంసలను అందుకుంటోందన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటూ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యం, సమయస్ఫూర్తి, పోరాటపటిమను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొనియాడారు. క్లిష్ట సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలు ప్రయాణికుల భద్రతకు ఎంతగానో దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. ప్రయాణికుల ప్రాణాలను అత్యంత విలువైనవిగా భావించి విధులు నిర్వర్తించిన స్మిత్ మచ్చర్ సేవాభావం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన వృత్తుల్లో పనిచేసే వారికి ఆయన చర్యలు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రశాంతంగా వ్యవహరించడం గొప్ప విషయమన్నారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న పైలట్ సేవలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రదర్శించిన ధైర్యం, వృత్తి నైపుణ్యం విమానయాన రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిపెట్టాయని పేర్కొన్నారు.

# యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి)

నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు.

# నా ఆస్తులు, మీ ఆస్తులపై బహిరంగ విచారణకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

**ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌లోకి చేరికలు**

ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన నాయకులను పార్టీ నాయకత్వం ఆహ్వానించింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కేటీఆర్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఆర్మూర్ ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చేరిన నాయకులు తమ రాజకీయ ప్రయాణాన్ని బీఆర్ఎస్‌తో కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు ఈ చేరికలు దోహదపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత



చురుకుగా నిర్వహించేందుకు కొత్త నాయకత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై మరింత సమర్థంగా పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు కొందరు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించినట్లు సమాచారం. గ్రామ, మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరడం పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని చేరికలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. చేరిన నాయకులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తామని ప్రకటించారు. రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఉద్యోగులకు దసరా కానుక!

(మొదటి పేజీ తరువాయి)

తక్షణం చేపట్టాల్సిన చర్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చించాలని మంత్రివర్గం నిర్దేశించింది. సబ్ కమిటీ త్వరగా సమావేశమై ఎల్‌నినో నష్ట నివారణపై చర్చించి, నివేదికను కేబినెట్‌కు అందించాలని చెప్పారు. ఈ నివేదికపై చర్చించేందుకు మంత్రివర్గం అత్యవసరంగా సమావేశం అవుతుంది. దీంతో పాటు అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులు, అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తారు. వారి సూచనలు, సలహాలు తీసుకుని, చర్యలు చేపట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. కరువు మండలాల ప్రకటనతో పాటు రాష్ట్రానికి తగిన సాయాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదిస్తుంది.

**భారీగా పెరిగిన విద్యుత్తు డిమాండ్.**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం భారీగా పెరిగింది. సగటున రోజుకు 15 వేల మెగావాట్ల వినియోగం ఉంటోంది. బుధవారం వాడకం ఏకంగా 19,892 మెగావాట్లు నమోదైంది. వర్షాలు లేక రైతులు బోర్లతో సాగు చేయడం, వాతావరణ మార్పులు, గృహ వినియోగం పెరగడం వల్ల విద్యుత్తు డిమాండ్ భారీగా నమోదవుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోత లేకుండా సరఫరా చేయడానికి అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, డిమాండ్ మేరకు కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు నిర్దేశించింది. కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. 7800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లను నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 4000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలపైమంత్రివర్గం చర్చించింది. కేంద్ర నిబంధనల మేరకు టెండర్లను పిలిచి, ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో సమగ్ర పళ్ల మార్కెట్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఈ మార్కెట్ ఏర్పాటు చేస్తారు. మొదటి దశ కింద రూ.650 కోట్లను మంజూరు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాజశేఖర్‌రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా ఈపీసీ విధానంలో చేపట్టిన కొన్ని ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉండిపోయాయి. ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉంటే రద్దు చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టుల నిలిపివేతకు గురువారం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 14, 15 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించి కెనాల్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. ఈ సీజన్‌లో దాదాపు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉంటుందని అంచనా. సాఫీగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రివర్గం అధికారులకు సూచించింది.

డిజిటల్ మీడియా అడ్వర్టయిజింగ్‌కు ప్రత్యేక పాలసీని అమలు చేసే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ రూపొందించిన డిజిటల్ అడ్వర్టయిజింగ్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రంలో ఈ పాలసీకి ఆమోదం తెలిపింది.

న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మరో నలుగురు గ్రూప్-1 అధికారులను కూడా ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పని చేసేందుకు నియమించాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులకు సంబంధించి వీరు లైజనింగ్ చేస్తుంటారు.

22-ఏ అంశంపై కొన్ని జీఓలు, మెమోలు జారీ ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసింది. యూఎల్‌సీ కింద పెండింగ్ ఉన్న అప్లికేషన్లు, లే-అవుట్లు, భవనాలకు అనుమతులు ఇచ్చి, నిషేధిత జాబితాలో ఉన్న భూముల వివరాలను తర్వాతి క్యాబినెట్ సమావేశం దృష్టికి తీసుకొస్తారు. 118, 76 జీఓల జారీ అనంతరం వచ్చిన దరఖాస్తులను కూడా తర్వాతి క్యాబినెట్ సమావేశంలో పెడతారు.

# అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

**హైదరాబాద్, అక్టోబర్ 1 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ కేంద్రంగా బీజేపీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో వరుస పర్య టనలు చేస్తున్నారు. గ్రేటర్, ఖైరతాబాద్ ఉప ఎన్నికతో పాటుగా పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ బీజేపీ నాయకత్వం కొత్త ప్రణాళిలతో బరిలోకి దిగుతోంది. అందులో భాగంగా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఆసక్తిగా మారుతోంది. తెలంగాణలో బీజేపీ ఈ సారి కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ అగ్రనాయకత్వం ఇప్పటికే పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించనున్నారు. అమిత్ షా పర్యటన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా భవిష్యత్ వ్యూహాలకు కీలకంగా మారుతోంది. కాంగ్రెస్ - బీఆరఎస్ లక్ష్యంగా అమిత్ షా తెలంగాణలో పార్టీ నేతలకు ఇప్పటికే దిశా నిర్దేశం చేసారు. కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ... ప్రత్యేకంగా తటస్థులతో మమేకం కావాలని పార్టీ ఆదేశించింది. కాగా, తెలంగాణలో పార్టీ కార్యాచరణ పైన ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోవడానికి "సడక్ సే సదన్ తక" కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో అమిత్ షా కరీంనగర్, మెదక్ జిల్లాలలో పర్యటించనున్నారు. కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజ్ లో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా అమిత్ షా పర్యటన సాగనుందని పార్టీ నేతలు చెబుతున్నారు. అమిత్ షా పర్యటన ద్వారా పార్టీ క్యాడర్‌లో జోష్ నింపాలని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వ్యూహం సిద్ధం చేస్తున్నారు. దీంతో, అమిత్ షా పర్యటన పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# ఎన్నికల కమిషన్ కార్యాలయం తగలబడిపోతది

**హైదరాబాద్, అక్టోబర్ 1 (వార్త వేదిక సూర్య):**

సర్‌లో భాగంగా ఖైరతాబాద్ లో తీసేసిన ఓట్లు తిరిగి పునరుద్దరించకుంటే ఊరుకొనేది లేదని దానం హెచ్చరించారు. హైదరాబాద్‌లో మాత్రం మామూలుగా ఉండదు.. తగలబడిపోతుందంటూ వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియలో భాగంగా తన నియోజకవర్గంలో 20 వేల ఓట్లను తెలిగించారని దానం చెప్పారు. ఎసఐఆర్ గురించి రాహుల్ గాంధీ పదే పదే ఎందుకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. ఇప్పుడు మా నియోజకవర్గంలో ప్రత్యేకించి 20 వేల ఓట్లు ఇప్పటివరకు కట్ చేశారని చెప్పుకొచ్చారు. వారికి నోటీసులు ఇచ్చారని.. దాన్ని సరిచేయాలని డిమాండ్ చేసారు. ఇందులో చాలా మంది బీజేపీతో అనుబంధంగా.. ఎవరైతే ఏఎంసీలున్నరో.. ఏఆర్‌వోలున్నరో బీజేపీతో కుమ్మక్కై పెద్ద ఎత్తున ఓట్లు తొలగించే ప్రక్రియ చేపడుతున్నారు. కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్తున్నానని... ఎవరైతే మా ఓట్లు తీయించే ప్రయత్నం జరుగుతున్నదో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఓటు చోరీ నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత తమ పై ఉందన్నారు. ఇప్పటిదాకా డిలీట్ చేసిన ఓట్లను మళ్లీ పరిగణలోకి తీసుకొని అందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేసారు. కాగా.. ఉప ఎన్నిక ప్రక్రియ ప్రారంభం వేళ దానం చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కాగా దానం పై న్యాయస్థానం అనర్హత వేటు తో ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఖాయమైంది. ఇప్పటికే ఈ మేరకు నోటిఫికేషన్ జారీ అయింది. త్వరలో ఎన్నికల సంఘం ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటించనుంది. కాగా.. ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ మహిళా నేత విజయా రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ సంచలనంగా మారిందది. ఇక.. ఇటు దానం నాగేందర్ సర్ ప్రక్రియలో భాగంగా ఖైరతాబాద్ లో తొలిగించిన ఓట్ల పైన దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఖైరతాబాద్ ఉప ఎన్నిక చుట్టూ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయం నడుస్తోంది. ఇప్పటికే ఉప ఎన్నిక ఖాయం కావటంతో కాంగ్రెస్ నుంచి తిరిగి దానం నాగేందర్ పోటీ చేస్తారని చెబుతున్నారు. అదే విధంగా బీజేపీ, బీఆరఎస్ నుంచి అభ్యర్థులు దాదాపు ఖరారయ్యారు. ఇటు ఎన్నికల సంఘం త్వరలోనే ఈ ఉప ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా.. ఈ ఎన్నిక పైన అభ్యర్థిత్వం పైన కాంగ్రెస్ నుంచి విజయారెడ్డి- దానం మధ్య పోటీ నెలకొంది. విజయా రెడ్డి తాజాగా ఈ ఉప ఎన్నిక పైన హైకోర్టను ఆశ్రయించారు. కాగా.. ఇటు దానం చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# సర్ ప్రక్రియ పొడిగింపు లేదు

## 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చాం.. సర్‌లో ఈసీ కొన్ని మార్పులు చేసింది

## ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 01(వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారిలో 20 శాతం మంది సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 92 లక్షల మందిలో 65 లక్షల మంది నోటీసులపై స్పందించినట్లు చెప్పారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకు బీఎల్ఓలు వెళ్లి సంబంధిత పత్రాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

# తీర్పు వచ్చే వరకూ.. ఉప ఎన్నిక వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించాలని పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించారు. 2024 జనవరి 20న దాఖలైన ఎన్నికల పిటిషన్.. జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఎదుట విచారణలో ఉంది. ఇటీవల దానం నాగేందర్‌పై వేటు పడటం, ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరగనుందన్న వార్తల నేపథ్యంలో.. విజయారెడ్డి తాజాగా గురువారం హైకోర్టు డివిజన్ బెంచ్ ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. తన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు లేదా ఉపఎన్నిక నిర్వహించనున్నట్లు నోటిఫై చేయకుండా ఈసీని అడ్డుకోవాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ రామకృష్ణారెడ్డిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

**బీఆర్ఎస్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు**

విజయారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ వాదనలు వినిపించారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని తాను దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ (ఈపీ) హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉందని.. అందులో తాను విజయం సాధిస్తే ఓట్లపరంగా రెండోస్థానంలో నిలిచిన తానే ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సదరు ఈపీపై నిర్ణయం వెలువడే వరకు ఖైరతాబాద్ ఉప ఎన్నిక కోసం నోటిఫై చేయకుండా ఈసీని నిలువరించాలని కోరారు. 'ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వర్సెస్ తెలంగాణ రాష్ట్ర సమితి అండ్‌అదర్స్' కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రస్తుత సందర్భానికి వర్తిస్తుందన్నారు. తమ ఈపీపై తీర్పు వచ్చే వరకూ ఖైరతాబాద్ స్థానాన్ని సాధారణ ఖాళీగా ప్రకటించడానికి, ఉప ఎన్నిక నిర్వహించడానికి వీల్లేదని పేర్కొన్నారు. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయి స్పందిస్తూ.. పిటిషనర్ వాదనతో తాము ప్రాథమికంగా ఏకీభవిస్తున్నామన్నారు. ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నోటిఫికేషన్ ఇవ్వబోమన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఈపీపై ఫలితం తేలేవరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయబోమని పేర్కొంటూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 6వ తేదీకి వాయిదా వేసింది.

# చెక్‌పవర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లింపులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు (డీపీఓ) ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది. కొత్త ఆదేశాల ప్రకారం.. గ్రామ పంచాయతీల్లో బిల్లుల చెల్లింపులకు సంబంధించిన చెక్కులపై ఉప సర్పంచ్ సంతకం చేయాల్సి ఉంటే.. కారణం లేకుండా వాటిని పెండింగ్‌లో పెట్టకూడదని తెలిపింది. తగిన కారణం లేకుండా ఏడు రోజులకు మించి సంతకం చేయకుండా జాప్యం చేస్తే సంబంధిత జిల్లా కలెక్టర్ దానిపై విచారణ చేపట్టాల్సి ఉంటుంది. విచారణలో ఉప సర్పంచ్ ఉద్దేశపూర్వకంగానే చెక్కులపై సంతకం చేయకుండా బిల్లుల చెల్లింపులను అడ్డుకున్నట్లు తేలితే.. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేవలం వ్యక్తిగత విభేదాలు, ఇతర కారణాలతో పంచాయతీ నిధుల చెల్లింపులు నిలిచిపోకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. చెక్కులపై సంతకం విషయంలో అనవసర జాప్యం కొనసాగి.. పంచాయతీ అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇలాంటి సందర్భాల్లో ఉప సర్పంచ్‌కు ఉన్న జాయింట్ చెక్ పవర్‌ను తొలగించి.. ఆయన స్థానంలో అధికారుల్లో ఒకరికి జాయింట్ చెక్ పవర్ కల్పించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ లేదా ఎంపీడీవోలో ఒకరికి ఉప సర్పంచ్ స్థానంలో జాయింట్ చెక్ పవర్ ఇచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా చెక్కుల చెల్లింపులు ఆగిపోకుండా పంచాయతీ నిధుల వినియోగం కొనసాగించేందుకు వీలు కలుగుతుంది. గ్రామ పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగడం కీలకం. అయితే కొన్ని చోట్ల సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య తలెత్తుతున్న విభేదాలు చెక్కులపై సంతకాల విషయంలో సమస్యలకు దారితీస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజా మార్గదర్శకాలను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు ఉప సర్పంచ్‌కు తన అభ్యంతరాలను తెలియజేసే అవకాశం ఉండేలా.. మరోవైపు కారణం లేకుండా సంతకాలు నిలిపివేసి పంచాయతీ కార్యకలాపాలను స్తంభింపజేయకుండా చర్యలు తీసుకునేలా నిబంధనలను స్పష్టం చేశారు. తాజా ఆదేశాలతో ఇకపై చెక్కులపై సంతకాల విషయంలో తలెత్తే వివాదాలను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఏడు రోజులకు మించి కారణం లేకుండా చెక్కులు పెండింగ్‌లో ఉంటే విచారణ చేపట్టి.. ఉద్దేశపూర్వక జాప్యం జరిగిందా లేదా అన్నది తేల్చాల్సి ఉంటుంది. విచారణ తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు.. అవసరమైన సందర్భాల్లో ప్రత్యామ్నాయ అధికారికి జాయింట్ చెక్ పవర్ అప్పగించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గ్రామ పంచాయతీల్లో బిల్లుల చెల్లింపుల ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు.. చెక్ పవర్ విషయంలో తలెత్తుతున్న వివాదాలకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ టాప్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్‌మాత్రమే అత్యధికంగా ఈ 18 శాతం వృద్ధిని సాధించాయి. గుజరాత్ 17 శాతం, కర్ణాటక 16 శాతం, మహారాష్ట్ర 15 శాతం మేర వృద్ధిని నమోదు చేశాయి. కాగా పలు రకాల రాష్ట్ర పన్నుల ద్వారా సెప్టెంబరు నెలలో ఖజానాకు గణనీయంగా ఆదాయం సమకూరింది. నిరుడు సెప్టెంబరు వసూళ్ల కంటే.. ఈసారి సెప్టెంబరులో 15 శాతం వృద్ధి నమోదైంది. జీఎస్టీ విలువ ఆధారిత పన్ను, ప్రొఫెషనల్ ట్యాక్స్ (పీటీ) కలిపి నిరుడు సెప్టెంబరు నెలలో 6,368 కోట్ల పన్ను రాబడి సమకూరింది. ఈ సెప్టెంబరులో రాష్ట్ర పన్ను రాబడి కింద రూ.7,303 కోట్లు వచ్చాయి. అంటే... రూ.935 కోట్ల అధికంగా సమకూరాయి. ఇది 15 శాతం వృద్ధిగా నమోదైందని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ వర్గాలు వివరించాయి. జీఎస్టీ కింద రూ.4,184 కోట్లు, వ్యాట్ కింద రూ.3,045 కోట్లు, ప్రొఫెషనల్ ట్యాక్స్ కింద రూ.74 కోట్లు వచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలల కాలంలో అన్ని రకాల పన్నుల ద్వారా రూ.44,372 కోట్లు సమకూరాయి.



# రంగారెడ్డి

# జర్నలిస్టుల హక్కుల కోసం..

## అక్టోబర్ 2 న గాంధీ జయంతి నాడు నిరసన !

### ఆరు డిమాండ్లపై తక్షణ జోక్యం అవసరం

### కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య అక్టోబర్ 1 :**

జర్నలిస్టుల హక్కులను సాధించడానికి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( ఐజేయు) పిలుపుమేరకు అక్టోబర్ 2 న గాంధీ జయంతి నాడు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు టి యు డబ్ల్యూ జే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్ తెలిపారు. డిమాండ్స్ డే లో భాగంగా జాతిపిత గాంధీజీ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి చెప్పారు.

ఇటీవల బెంగళూరు లో నిర్వహించిన ఐజేయు కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడంపై సమావేశం ఖండించిందని అన్నారు.

పెద్ద ఎత్తున నిరసన తెలిపాలని నిర్ణయించిందన్నారు. బెంగళూరు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గాంధీ జయంతి నాడు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ తో పాటు జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొంటారని యాదగిరి అన్నారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రం సమర్పిస్తామని చెప్పారు.

ప్రధాన డిమాండ్లు ఈ కింది విధంగా ఉన్నాయని వివరించారు.ముఖ్యంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలి.అందుకు ప్రత్యేక చట్టం తేవాలి.

రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలి.

నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.

రాష్ట్రంలో ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.

జర్నలిస్టుల భద్రతా కోసం చట్టం తేవాలి అని యాదగిరి డిమాండ్ చేశారు. మీడియా నిపుణులు ఎదుర్కొంటున్న కీలకమైన నిర్మాణాత్మక చట్టపరమైన సమస్యలపై తక్షణం కేంద్రం జోక్యం కోరుతున్నామన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ఈ విషయంలో స్పందించాల్సిందిగా తమ సంఘం కోరుతుందన్నారు.పత్రికా స్వేచ్ఛను,మీడియా కార్మికుల సామాజిక-ఆర్థిక భద్రతను పరిరక్షించడానికి కీలకమైన ఆరు ముఖ్యమైన డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలని యాదగిరి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి.

ఉద్యోగులకు ఇస్తున్న విధంగా హెల్త్ కార్డులు ఇచ్చి,క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని టీయూడబ్ల్యూజే కోరుతోందని యాదగిరి పేర్కొన్నారు.



## అక్టోబర్ 3న ఆరుద్రాష్టమి వ్రత మహోత్సవం

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి అక్టోబర్ 1 :**

సంగారెడ్డి మండలం ఫసల్ వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో అక్టోబర్ మూడవ తేదీన 2600 మంది మహిళలతో ఆరుద్రాష్టమి వ్రతం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు.ఆశ్రమంలో గురువారం మీడియాతో మాట్లాడారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వ్రత మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 27 సంవత్సరాల తర్వాత ఈ యోగం చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మీడియా ఇన్చార్జి తోపాజి అనంత కిషన్, సభ్యులు ప్రశాంత్ కుమార్, వెంకట్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు జగ్గారెడ్డికి ఆహ్వానం

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి అక్టోబర్ 1 :**



గ్రామ పాలన అధికారులుగా నియమితులై ఏడాది పూర్తయిన సందర్భంగా సంగారెడ్డిలో రేపు నిర్వహించనున్న కృతజ్ఞత సభకు హాజరు కావాలని జీపీవోల సంఘం నాయకులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని ఆహ్వానించారు. గురువారం ఐబీ గెస్ట్‌హౌస్‌లో జగ్గారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.గత ప్రభుత్వ హయాంలో వీఆర్వో వ్యవస్థ రద్దుతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం తమను తిరిగి స్వంత శాఖల్లోకి తీసుకువచ్చిందని జీపీవోలు తెలిపారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి జీపీవోలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీవోల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

### సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య అక్టోబర్ 01:**



సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో నూతన కళ్ళు దుకాణం గౌండ్ల సంఘం ఆధ్వర్యంలో ప్రారంభం

**మొయినాబాద్ మున్సిపాలిటీ అక్టోబర్ 01 (వార్త వేదిక సూర్య )**



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన దుకాణం గౌడ సంఘం అధ్యక్షుడు సుభాష్ గౌడ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు వారు మాట్లాడుతూ కళ్ళు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కళ్ళు సురపాలకమని కల్లు తాగితే ఎంతో మంచిదని నాణ్యత మైన కళ్ళు అందిస్తామని సంఘ సభ్యులు తెలిపారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, కౌన్సిలర్లు చదువు శ్రీలత రామ్ చరణ్ ముదిరాజ్, గునుగుర్తి శిరీష కిరణ్,మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూ, మండల వైస్ ప్రెసిడెంట్ జెవంత్ ,మాజీ ఉపసర్పంచ్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్ ,యాదయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్, జోసఫ్ వెంకటేష్ గౌడ్,,పాండు గౌడ్,కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల కోసం ఐఎల్‌డబ్ల్యూఎఫ్ కొత్త కార్యవర్గం

### - అసంఘటిత కార్మికులకు కనీస వేతనం, బీమా, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**



అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని ఐఎల్‌డబ్ల్యూఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ప్రకటించింది. బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.చైర్మన్‌గా మీర్ ఇనాయత్ అలీ బాఖ్రీ, అధ్యక్షుడిగా సి. అమర్, ఉపాధ్యక్షుడిగా ఉప్పుమూరి విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్. భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సామి, కోశాధికారిగా ఎస్. మైపాల్, సంయుక్త కార్యదర్శిగా సి. శివ ఎన్నికయ్యారు. తెలంగాణలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, డ్రైవర్లు, లారీ కార్మికులకు కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని నూతన కార్యవర్గం డిమాండ్ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందే లేదా తీవ్రంగా నష్టపోయే డ్రైవర్లకు రూ.50 లక్షల బీమా, డ్రైవర్లు, వారి కుటుంబాలకు ఆరోగ్య రక్షణ కార్డులు అందించాలని కోరింది.అదేవిధంగా డ్రైవర్ సహజ మరణం సంభవించినప్పుడు కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కార్మికుల సంక్షేమానికి సంబంధిం చిన ఈ ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఐఎల్ డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం వెల్లడించింది.

## సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు మంచి స్పందన



### నెల రోజుల్లో 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం

### 334 విద్యాసంస్థలకు నిరంతర సరఫరా

### విద్యార్థుల హాజరు 15 శాతం పెరుగుదల

**మంథని, అక్టోబర్-01, ( వార్త వేదిక సూర్య )**

విద్యార్థులకు ఉదయాన్నే పోషకాహార అల్పాహారం అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నెల రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. వ్యవసాయ మార్కెట్ యార్డులోని 8 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఏర్పాటు చేసిన ఈ కిచెన్‌ను ఆగస్టు 24న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు.

ప్రస్తుతం ఈ కేంద్రం నుంచి పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల పరిధిలోని 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు.. మొత్తం 334 విద్యాసంస్థల్లోని 17,244 మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందిస్తున్నారు. ప్రత్యేక వాహనాల ద్వారా పాఠశాలలకు సకాలంలో చేరేలా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో అల్పాహారం తయారు చేసి ప్యాకింగ్, రవాణా ప్రక్రియలను సిబ్బంది సమన్వయంతో నిర్వహిస్తున్నారు.

హాజరులో 15 శాతం పెరుగుదల

బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలుతో విద్యార్థుల హాజరులో సానుకూల మార్పు కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సగటు హాజరు సుమారు 15 శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. ఉదయాన్నే అల్పాహారం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వస్తున్నారని, చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

మండలాల వారీగా..

పెద్దపల్లి 4,896, మంథని 1,899, ఓదెల 1,605, శ్రీరాంపూర్ 1,828, కమాన్‌పూర్ 1,231, ముత్తారం 1,231, రామగిరి 1,872, సుల్తానాబాద్ 2,682 మంది విద్యార్థులకు అల్పాహారం అందుతోంది.

ఆరు రకాల మెనూ

విద్యార్థులకు వారంలో వివిధ రకాల అల్పాహారాన్ని అందిస్తున్నారు. ఇడ్లీ--సాంబార్, పూరీ--ఆలూ కుర్మా, దోస--చట్నీ, ఉప్మా--చట్నీ, మిల్లెట్ ఇడ్లీ--సాంబార్, బోండా--చట్నీ తదితరాలను మెనూలో చేర్చారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా (హెచ్ కె ఎం సి ఎఫ్ ) అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార స్థితి మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడు తోందని నిర్వాహకులు తెలిపారు.

## భరత్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమం

### పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ..తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలి.

### డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.

**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (వార్త వేదిక సూర్య) :**

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే లక్ష్యంతో గురువారం ఉదయం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొని పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ శంకర్, నిరంజన్ తదితరులు పాల్గొని కాలనీలో పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడటంతో పాటు, కాలనీలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడవేయకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, కాలనీ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. కాలనీలో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను తడి, పొడిగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### : రాజేంద్రనగర్ డివిజన్ సమావేశంలో బీజేపీ నాయకులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్ర నగర్ డివిజన్ పరిధిలోని ఎర్రబోడలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సప్న రెడ్డి అధ్యక్షతన విశేష కార్యక్రమం జరిగింది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం మరియు పోషకాహార భద్రత కోసం మిషన్ శక్తి/పోషణ్ అభియాన్ ద్వారా అనేక పథకాలను అందిస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ?గర్భిణులకు మెరుగైన పోషక విలువలు అందించడంలో, క్షేత్రస్థాయిలో విశేష సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా వర్కర్లను గుర్తించి వారికి ఈ వేదికపై ఘనంగా సన్మానం చేశారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు వనితా రెడ్డి, పవన్ కుమార్, మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, షేక్ బాషా, బాల సాయిలతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు సంజయ్, హన్షిత ఎంపిక

**మంథని, అక్టోబర్ -01 (వార్త వేదిక సూర్య )**



జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ లాన్ టెన్నిస్ ఆటల పోటీలలో కృష్ణవేణి హై స్కూల్ మంథని విద్యార్థులు సంజయ్ రామానుజన్, హన్షిత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్న వీరిద్దరూ రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు.

క్రీడల్లో ప్రతిభను ప్రోత్సహిస్తున్న కృష్ణవేణి హై స్కూల్‌కు ఈ విజయం మరో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

ఈ సందర్భంగా ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ సమ్మయ్య, కొమురోజు శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మంథని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సోలార్ విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించండి : డిఈ వి.ప్రభాకర్

**మంథని,అక్టోబర్ -01 ( వార్త వేదిక సూర్య )**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సేతు అభియాన్ సదస్సులు వినియోగదారులకు ఒక మంచి అవకాశమని, మూడు రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ లో ప్రతీ వినియోగదారుడు తన ఇంటిపై సోలార్ పలకలు బిగించుకొనడానికి స్పాట్ రిజిస్ట్రేషన్ పొందాలని డిఈ ఆపరేషన్ మంథని వి.ప్రభాకర్ సూచించారు.

ఈ సదస్సును ప్రారంభిస్తూ, ఎన్పీడీసీఎల్, టీజీ రెడ్కో అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు ఒకే వేదిక వద్ద అందుబాటులో ఉండటం వల్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, ఉద్యోగులు ఉన్న కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం కల్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా సుమారు 10 స్పాట్ రిజిస్ట్రేషన్లు జరిగాయి.

ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , ఈఆర్సీ సభ్యులు శశిభూషణ్ కాచే , మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న , పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బుద్ధర్తి బుచ్చయ్య, వినియోగదారులు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ మంథని, అసిస్టెంట్ ఇంజనీర్ మంథని ,లీడ్ బ్యాంక్ మేనేజర్, వెండర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న పట్వారీ శశిధర్.

**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (వార్త వేదిక సూర్య) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనారోగ్య కారణంగా చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" వి. జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్ల లోని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించినవారికి నియోజకవర్గంలోని 25 మందికి రూ.14,95,000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఆపద సమయంలో, బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ సహాయ నిధి సకాలంలో మద్దతు అందించడం ద్వారా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడుతుందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్, నాయకులు, డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, లేబర్ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, యువకులు, లబిదారులు, ప్రజలు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 134
శుక్రవారం 02 అక్టోబర్ 2026



## ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత స్కూల్ డ్రెస్‌ల పంపిణీ

మంథని, అక్టోబర్-01 ( వార్త వేదిక సూర్య )

మంథని మండలం ఖానాపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత స్కూల్ డ్రెస్‌లను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, ఏఏపీసీ చైర్మన్ నర్ర సుకన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. వేణుసాగర్ పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉచిత యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది.

## చేనేత కార్మికుల మగ్గం వేతనాలు పెంచాలి

గట్టుప్పల.అక్టోబర్ 1.వార్త వేదిక సూర్య:



మండల కేంద్రం లోని చేనేత కార్మికుల మొగ్గం నేత వేతనాలు పెంచాలని చేనేత పారిశ్రామిక సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు భవాండ్ల శ్రీనివాస్ కు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యావసర ధరలకు అనుగుణంగా చేనేత మగ్గం నేత కార్మికుల వేతనాలు పెంచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అందే రాము, కార్మిక సంఘం జిలా నాయకులు కర్నాటి వెంకటేశం,నామని స్వామి,చేరుపల్లి కృష్ణయ్య,కుకూడాల అశోక్, కర్నాటి యాదయ్య,కొంగరి పాండు, మెట్టు రాము,సామల ఆంజనేయులు,పున్న నర్సింహా, రవ్వ రాములు, వల్లకటి నర్సింహా,కర్నాటి గణేష్ సంగెపు శ్రీహరి, సురేపల్లి మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు

## ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలి - సీఈఓ సుదర్శన్ రెడ్డి

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 01: ( వార్త వేదిక సూర్య)






ఎస్ఐఆర్-2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట సమీకృత కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, ఓటర్లను నోటీసుల కోసం, పత్రాల కోసం కార్యాలయాలకు పిలవరాదని, బీఎల్ఓలే నేరుగా ఇళ్లకు వెళ్లి నోటీసులు ఇచ్చి, పత్రాలు అక్కడే స్వీకరించాలని స్పష్టం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఆన్ లైన్ లో విచారణ చేపట్టాలన్నారు.

ఫారం-6 కు డిక్లరేషన్ తప్పనిసరి అని, ఫారం-6, 7, 8 వివరాలను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదులో 31.10.2023 ను కట్ ఆఫ్ తేదీగా తీసుకోవాలని, పాత ఓటర్లు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలిపారు.

అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులతో సమీక్షించి, పెండింగ్ నోటీసులు, దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజు, ఎన్నికల విభాగం అధికారులు రాజేందర్ రెడ్డి, భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభం

### సంవత్సరంలోపు పనులు పూర్తి చేస్తాం
### మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని, అక్టోబర్ -01 ( వార్త వేదిక సూర్య )

మంథని పట్టణ కూరగాయల వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించనున్న నూతన వెజ్ మార్కెట్ పనులను మరో రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి, మున్సిపల్ శాఖ ద్వారా సాంకేతిక ఆమోదం పొందిన నిర్మాణ ప్రణాళిక (టెక్నికల్ అప్రూవల్ ప్లాన్)ను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలు అధికారులు, కాంట్రాక్టర్స్ తో గురువారం పరిశీంచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో ప్రజలకు, వ్యాపారస్తులకు అన్ని విధాలా సౌకర్యవంతంగా ఉండేలా ఆధునిక వసతులతో వెజ్ మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు.



మార్కెట్ నిర్మాణంపై ఎలాంటి అపోహలు, వదంతులు, పుకార్లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. పనులు ప్రారంభమైన అనంతరం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా, ఒక సంవత్సరంలోపు వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు , మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి




### అనాథ వృద్ధులను ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించాలి
### సీనియర్ సిటిజన్స్ చట్టం ద్వారా పిల్లల పేరున ఉన్న భూములను తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన ఏకైక జిల్లా పెద్దపల్లి
### అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న డీసీపీ

పెద్దపల్లి,అక్టోబర్ -01 ( వార్త వేదిక సూర్య )

సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు ఏదైనా పనిమీద వచ్చినప్పుడు వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్ల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112కు లేదా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు.సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి తెలంగాణలో పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు పెద్దపల్లి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని డీసీపీ తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లాలో ఇలాంటి రెండు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని డీసీపీ తెలిపారు.

వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. మన తల్లిదండ్రులను ప్రేమగా, గౌరవంగా చూసే విధానం పిల్లలపై కూడా ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధంగా తమను గౌరవించేలా కుటుంబంలో మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. వృద్ధులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని డీసీపీ కోరారు. సుల్తానాబాద్‌లో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులో ఉందని తెలిపారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

### దోర్నాల సంజీవ

చిట్యాల అక్టోబర్ 1 వార్తా వేదిక సూర్య

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని శ్రీ రామలింగేశ్వర తాపీ వర్కర్స్ యూనియన్ గుండ్రాంపల్లి అధ్యక్షులు దోర్నాల సంజీవ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు గుండ్రాంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి, ధరల పట్టికను విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగినప్పుడు కార్మికునికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు పనికి తగ్గ వేతనం రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తరఫున వచ్చేటువంటి సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలని కోరారు.

ఈ సమావేశంలో శ్రీ రామలింగేశ్వర తాపీ వర్కర్



యూనియన్ గుండ్రంపల్లి ఉపాధ్యక్షులు బండా నరసింహ ప్రధాన కార్యదర్శి ఉప్పలపల్లి రామచంద్ర సహాయ కార్యదర్శి అర్వపల్లి లింగస్వామి కోశాధికారి రెడపాక లింగస్వామి సభ్యులు కాసర్ల నరసింహ, చెరుకుపల్లి సాయిలు, రెడపాక సుధీర్, రత్నం యాదయ్య, యాకారి అమర్, బుస్సు నరసింహ, చెరుకుపల్లి బాబు, రెడపాక రాములు, వలిగొండ కిష్టయ్య, రత్నం స్వామి, బుస్సు నారాయణ, కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దామన్న ఆశయాలే మా బాట.. కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం: కొప్పుల వేణారెడ్డి

### 40 ఏళ్ల అనుబంధం మరువలేనిది..
### దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

సూర్యాపేట, అక్టోబర్ 01:( వార్త వేదిక సూర్య )

మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కొప్పుల వేణారెడ్డి మాట్లాడారు.

స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో తనకు 40 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందని, ఆ అనుబంధం మరువలేనిదని తెలిపారు. దామన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా దామన్న



ముందుండి అండగా నిలిచేవారని, తన రాజకీయ జీవితంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తీర్చిదిద్దారని అన్నారు. దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వేణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బంధం విష్ణు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కుందమల్ల శేఖర్, దరావత్ లింగా నాయక్, గార్లపాటి వెంకట రెడ్డి, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్ నాయుడు, రమాదేవి, శిరీష, షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, చిత్తలూరి జానయ్య, బొల్లం వెంకన్న, షేక్ నజీర్, నర్సింగ్ మహేష్, నర్సింగ్ కిరణ్, అనంతుల నవీన్, కోరుట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

### రక్తదానం సామాజిక బాధ్యత...మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ
### విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 01 (వార్త వేదిక సూర్య) :

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి, వారికి పునర్జన్మ ప్రసాదించినట్లవుతుందని పేర్కొన్నారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందక ప్రాణాపాయ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద రక్తదాతలు అందించే రక్తం ఎంతో విలువైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకుని, మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని కోరారు. రక్తదానం అనేది కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా, మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని ఆయన అభిప్రాయపడ్డారు. యువత రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజంలో సేవాభావాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో అఖిల్, లక్ష్మీ ప్రసాద్, రాధాకృష్ణ, సందీప్, రాకేష్, భరత్, అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమం

పెద్దపల్లి, అక్టోబర్ -01 ( వార్త వేదిక సూర్య )



పెద్దపల్లి స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ, ఇండియన్ ఆర్మీలో చేరే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం, రహదారి భద్రతా నియమాలు మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఉన్న అవకాశాలు, అర్హతలు, యువతకు అందుబాటులో ఉన్న వివిధ కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకట్ రెడ్డి , మాజీ సైనికులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సైనికులు, అంతర్జాతీయ పర్వతారోహకులు లెంకల మహిపాల్ రెడ్డి , కళాశాల లెక్చరర్లు, తదితర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి, రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ, దేశ సేవ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులకు సూచించారు.

## చిన్నారుల చిరునవ్వే లక్ష్యంగా సేవా కార్యక్రమం

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, అక్టోబర్ 01(వార్త వేదిక సూర్య)



సేవా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్‌నగర్ మరియు వెస్ట్ మారేడ్‌పల్లి టు బిహెచ్‌కె ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పండ్లు, పలకలను పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని మాట్లాడుతూ..అంగన్‌వాడీ టీచర్లను సన్మానించి, చిన్నారుల సంరక్షణ, విద్య, ఆరోగ్యం మరియు పోషణ కోసం వారు అందిస్తున్న సేవలను అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత, తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి అవసరమైన పోషక విలువలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కార్యక్రమాలపై మహిళలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సేవల గురించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సేవా సంకల్పం ఇన్‌చార్జ్ టోపీ శంకరన్న, నాగభూషణం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జిత్తు గణేష్, చిన్న వీరయ్య, రాజగోపాల్, హరిప్రసాద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్



## ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కూటమిని గెలిపించండి

### కూటమికి ఐఎన్టీయూసీ మద్దతు

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )

ఉద్యోగ భద్రత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం పై పూర్తి అవగాహన కలిగిన ఐక్య కూటమి నక్షత్రం బాణం గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి వై చంద్రయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ ఆర్టీసీ డిపో దగ్గర కూటమికి మద్దతు తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కూటమి కృషి చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యాలు ఆర్టీసీ కార్మికులు కూడా పొందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. 2025 వేతన సవరణ కోసం కృషి చేస్తామని తెలిపారు. 2017 21 వేతన సవరణ ఏరియల్ రిటైర్డ్ కార్మికులతో సహా అందరికి చెల్లించేందుకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రైవేటీకరణ అడ్డుకోవడం సంస్థ అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఐక్య కూటమి క్లాస్ త్రీ బాణం గుర్తు, క్లాస్ సిక్స్ నక్షత్రం గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక హక్కుల కోసం పోరాటపటిన కలిగిన సంఘాలను గెలుపు కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి సి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు తెలియజేస్తుందని నల్గొండ ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నక్షత్రం గుర్తుకు రాష్ట్రవ్యాప్తంగా బాణం గుర్తు పోటీ చేస్తున్నాయని వాటిని గెలిపించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని, మహిళలకు సదుపాయాలు భద్రత ప్రత్యేక సౌకర్యాలు కల్పన కోసం పనిచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూటమికి మద్దతు తెలియజేస్తుందని విలీన ప్రక్రియ ముందుకు సాగాలంటే ఐక్య కూటమి గెలవాలని అందుకు కార్మిక వర్గం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో గౌరవ అధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య టీఎంయూ (అశ్వద్ధామ వర్గం) రీజియన్ అధ్యక్షుడు దయాజుద్దీన్ డిపో నాయకులు సాయి, బిక్షం,కె సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఫ్లాష్ వాక్

### విద్యార్థులు, యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )






సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ లావాదేవీల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేసి బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు, డబ్బును కాజేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సైబర్ మోసాల కారణంగా ప్రతి సంవత్సరం సుమారు రూ.1,800 కోట్ల మేర నష్టం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు, క్యూ ఆర్ కోడ్/యు పి ఐ మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, ఓటిపి/పిన్ దొంగతనం, నకిలీ ఉద్యోగ అవకాశాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకులు, ఏ పి కె ఫైళ్ల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి పోలీసు అధికారి, ప్రభుత్వ అధికారి, బ్యాంకు అధికారి లేదా ఇతర సంస్థల ప్రతినిధులమని చెప్పి బెదిరించినా, వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలు అడిగినా నమ్మవద్దని ఎస్పీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి, ఏటిఎం పిన్ , యు పి ఐ పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దన్నారు. అలాగే గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద ఏ పి కె లను డౌన్‌లోడ్ చేయడం, తెలియని క్యూ ఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం చేయవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, బహుమతులు, రుణాల పేరుతో వచ్చే ప్రకటనలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా ఆగండి, ఆలోచించండి, నిర్ధారించుకోండి అనే విధానాన్ని పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కాల్, మెసేజ్ లేదా ఆన్‌లైన్ లావాదేవీ ఎదురైనప్పుడు తొందరపడి స్పందించకుండా ముందుగా వివరాలను ధృవీకరించుకోవాలని అన్నారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.విద్యార్థులు, యువత సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకొని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ గారు కోరారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ ఫ్లాష్ వాక్ ద్వారా విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ "అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ" అనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బి సీఐ నాగరాజు,2 టౌన్ సీఐ ఆది రెడ్డి,ఎస్. ఐ సైదా బాబు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మృతి

### ఆయన మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటు

సూర్యాపేట బ్యూరో చిలుకూరు అక్టోబర్ 01:( వార్త వేదిక సూర్య )





మండల పరిధిలోని బేతవోలు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెమిడాల జనార్ధన్ గుండెపోటుతో గురువారం అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు వెళ్లి ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేమిడాల జనార్ధన్ మరణించడం ఉద్యమానికి తీరని లోటని, కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆయన పిలుపు మేరకు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం బలోపేతానికి కృషి చేశారని 15 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా, మండల సీనియర్ నాయకులుగా పనిచేసి కృష్ణ మాదిగ పిలుపు మేరకు అనేక ఉద్యమాలలో పాల్గొని సభలకు జనాలను తరలించడంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారని అన్నారు. ఆత్మ అభిమానానికి, ఆత్మగౌరవానికి ప్రతికగా గ్రామంలో ఒక పెద్ద ఉద్యమ సంస్థగా ఆవిర్భవించడంలోనూ పార్టీలకు దీటుగా ఉద్యమాలు చేసిన చరిత్ర తనదని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పక్షాన ఉద్యమాలు చేసి పెన్షన్లు ఇప్పించడంలో తన వంతు పాత్ర పోషించారు. వామపక్ష పార్టీలతో కలిసి భూ పోరాటాలు చేసి నిర్బంధాలను కూడా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.ఆయన మృతి ఉద్యమాలకు తీరనిలోటని వారి కుటుంబానికి దేవుడు గొప్ప మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు నెమ్మాది మహేష్, రెమిడాల ఆనంద్ రావు,

వంగూరి రాంబాబు, వంగూరి రమేష్, నవీన్, సుధాకర్, ప్రభాకర్, నెమ్మది నాగరాజు, రెవిడాల బాబు, రేమిడాల లింగయ్య, నెమ్మది నాగార్జున, నెమ్మాది అంజి,వీరయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## నేటి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలి





### టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )

జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే క్యాష్ లెస్ చికిత్స అందించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారం రోజులపాటు టీయూడబ్ల్యూజే(143) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పోస్టు కార్డుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(143) తిప్పర్తి మండల కమిటీని అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు.

టీయూడబ్ల్యూజే 143 అనే సంఘం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో హెల్త్ కార్డుల సాధనతో పాటు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, వారి పిల్లల విద్యకు చేయూత అందించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని ఆసుపత్రుల్లోనే పరిమితంగా అమలవుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో కార్డులు చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీకి అభినందనలు..**

టీయూడబ్ల్యూజే(143) తిప్పర్తి మండల నూతన అధ్యక్షుడిగా జేరుపోతుల సైదులు గౌడ్ (సీనియర్ జర్నలిస్టు), ప్రధాన కార్యదర్శిగా జంజరాల రవికుమార్ (నమస్తే తెలంగాణ) ఎన్నికైన సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఫహీం, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, దండంపల్లి రవికుమార్, గంట సైదులు, మామిడి వెంకటేశ్వర్లు, కారింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలు నేరాల బాట పట్టకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### బాలల రక్షణ, చెడు వ్యసనాల నివారణ, బాల నేరాల నియంత్రణపై సమగ్ర కార్యాచరణ అవసరం..

### జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )




బాలలు నేరాల బాట పట్టకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. బాలల రక్షణ, బాల నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల వినియోగం నివారణ, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు.

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థ కి సంబందించిన వివిధ శాఖలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో బాలలు నేరాలకు పాల్పడటానికి గల కారణాలు, చెడు వ్యసనాలకు అలవాటు పడటానికి దారితీస్తున్న పరిస్థితులు, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల విద్య, ఆరోగ్యం, సంక్షేమం, రక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైన వైద్య, మానసిక సహాయం అందించడం ద్వారా బాలలను నేరాల నుంచి దూరంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే కొంతమంది పిల్లలు దొంగతనాలు, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలు సహా వివిధ నేరాల్లో పాల్గొంటున్నట్లు సమావేశంలో ప్రస్తావించారు. జిల్లాలో సుమారు 130 మంది బాలలు వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో భాగమైన అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు నేరాల వైపు మళ్లడానికి గల సామాజిక, కుటుంబ, ఆర్థిక, మానసిక కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉందని వివరించారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, కుటుంబ సమస్యలు, పేదరికం, చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, మత్తు పదార్థాల సులభ లభ్యత, పాఠశాలలకు దూరమవడం వంటి అంశాలు పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

ముఖ్య అతిథి డాక్టర్. ఇసిడోర్ ఫిలిప్స్, (టెక్నికల్ అడ్వైసర్, చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్, యూనిసెఫ్ మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలను హానికరమైన, ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి రక్షించడం హింస, దోపిడీ, బాల కార్మికత్వం, చెడు వ్యసనాలు, నేర ప్రవృత్తులు మరియు ఇతర ప్రమాదాల నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారులు మరియు సమాజం సమష్టిగా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, వారి హక్కులను పరిరక్షించడంతో పాటు సరైన మార్గనిర్దేశం అందించాలని అన్నారు.

పిల్లలు నేరాలకు పాల్పడినప్పుడు కేవలం శిక్షాత్మక చర్యలకే పరిమితం కాకుండా, వారి వయస్సు, కుటుంబ పరిస్థితులు, విద్య, మానసిక స్థితి, సామాజిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని చట్టబద్ధమైన బాల న్యాయ విధానాల ప్రకారం మార్గనిర్దేశం చేయాలని అన్నారు. బాలలు తిరిగి నేరాల బాట పట్టకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, కుటుంబ సహకారం, కౌన్సెలింగ్ ద్వారా సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా చేయడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్. ఇసిడోర్ ఫిలిప్స్, (టెక్నికల్ అడ్వైసర్, చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్, యూనిసెఫ్), అడిషనల్ ఎస్పీ రమేష్,జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి,డిఎస్పీ లు శివరాం రెడ్డి,రవి,శ్రీనివాస్ రావు,విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, యూత్ అండ్ స్పోర్ట్స్, పంచాయతీరాజ్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొని బాలల రక్షణ, బాల నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.



## గాంధీ జయంతి నాడు మాంసం విక్రయాలు బంద్ - ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు

### మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి హెచ్చరిక

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 01: ( వార్త వేదిక సూర్య)

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో మాంసం, చికెన్ విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హనుమంత్ రెడ్డి ఆదేశించారు.

గాంధీజీ అహింసా సిద్ధాంతానికి గౌరవసూచకంగా ఆ రోజు పట్టణంలోని అన్ని మాంసం దుకాణాలు మూసివేయాలని, జంతువధ, జీవహింసకు పాల్పడటం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.

ఆదేశాలను బేఖాతరు చేసి దుకాణాలు తెరిచి విక్రయిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దుతో పాటు జరిమానా, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గాంధీ జయంతి రోజున అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత పాటించాలని, వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి సంఘ నాయకులు

సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 01: ( వార్త వేదిక సూర్య)



నూతనంగా సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎస్ ఎఫ్ ఐ, బి సి విద్యార్థి సంఘం నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, నిద్ర సంపత్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న పలు విద్యారంగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, సంక్షేమ అంశాలపై చర్చించారు.

జిల్లాలో పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు డీఈఓను కోరారు.

## మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛ హిసేవ కార్యక్రమం

### స్వచ్ఛతే లక్ష్యంగా గ్రామాల్లో శ్రమదానం

సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 01:( వార్త వేదిక సూర్య )







సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు, సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ రహదారులు, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను బాధ్యతగా భావించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ గ్రామాల సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

### దోర్నాల సంజీవ అధ్యక్షులు

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని శ్రీ రామలింగేశ్వర తాఫీ వర్కర్స్ యూనియన్ గుండ్రాంపల్లి అధ్యక్షులు దోర్నాల సంజీవ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు గుండ్రాంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి, ధరల పట్టికను విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగినప్పుడు కార్మికునికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు పనికి తగ్గ వేతనం రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తరఫున వచ్చేటువంటి సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ రామలింగేశ్వర తాపీ వర్కర్ యూనియన్ గుండ్రంపల్లి ఉపాధ్యక్షులు బండా నరసింహ ప్రధాన కార్యదర్శి ఉప్పలపల్లి రామచంద్ర సహాయ కార్యదర్శి అర్వపల్లి లింగస్వామి కోశాధికారి రెడపాక లింగస్వామి సభ్యులు కాసర్ల నరసింహ, చెరుకుపల్లి సాయిలు, రెడపాక సుధీర్, రత్నం యాదయ్య, యాకారి అమర్, బుస్సు నరసింహ, చెరుకుపల్లి బాబు, రెడపాక రాములు, వలిగొండ కిష్టయ్య, రత్నం స్వామి, బుస్సు నారాయణ, కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 134
శుక్రవారం
02 అక్టోబర్ 2026

## గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య

**గట్టుప్పల.అక్టోబర్1వార్త వేదిక సూర్య:**



అప్పుల బాధతో బాధపడుతు మనోవేదనకు గురై విరక్తి చెందిన కౌడగాని బిక్షమయ్యా(48) గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు.ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రనికి చెందిన కౌడగాని బిక్షమయ్యా (48) వ్యవసాయం చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు మనోవేదనకు గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధి హాస్పిటల్ కు తరలించాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించారు.మృతుడి కుమారుడు కౌడగాని జగత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.తెలిపారు

## పిల్లలమర్రిలో స్వచ్ఛతా శ్రమదానం.. కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ మమత

### పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: మేయర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**




చారిత్రక పిల్లలమర్రి ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా--2026 కార్యక్రమంలో భాగంగా గురువారం 'ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' నినాదంతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ స్వయంగా పిల్లలమర్రి పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి శ్రమదానంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలు భాగస్వాములై తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేగ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు, పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, టీజీఎస డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యూ దొడ్డలోనిపల్లి విద్యార్థులు, ఎస్‌బీఐ బ్యాంక్ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం..

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్...

### రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు: మేయర్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**



ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటంలో రక్తదానం ఎంతో కీలకమని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, రక్తదానం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని పేర్కొంటూ రక్తదానం చేసిన వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఎస్. రవికుమార్, వైస్ చైర్మన్ రామకృష్ణయ్య, ట్రెజరర్ జి. రమణయ్య, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి దివ్య జ్యోతి, మాజీ రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న రేవల్లి యువకుడికి ఎక్సలెన్సీ అవార్డు..

### పోలీసు విధుల్లో ప్రతిభకు గుర్తింపు.. గ్రామానికి గర్వకారణం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**



పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ బాలానగర్ మండలం చిన్న రేవల్లి గ్రామానికి చెందిన ఉల్కుంద్ కార్ మహేష్ ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. రాణిగంజ్ ఎస్పీఎఫ్ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న మహేష్ సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అదనపు డీజీపీ స్వాతి లక్రా చేతుల మీదుగా అవార్డును అందుకోవడం విశేషం. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, పనితీరుతో గుర్తింపు పొందిన మహేష్‌కు ఈ పురస్కారం లభించడంతో కుటుంబ సభ్యులు, చిన్న రేవల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి పోలీసు శాఖలో తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహేష్‌ను గ్రామస్థులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుంటూ పోలీసు శాఖలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి




### ఓటర్ల తొలగింపును నిలిపివేయాలి..

### తెలంగాణ చౌరస్తాలో వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా.

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

ఎన్నికల కమిషన్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని వామపక్ష పార్టీలు, సెక్యులర్ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రామచందర్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎండీ కాలేదు మాట్లాడుతూ.. తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని, ఎన్నికల కమిషన్‌ను గతంలో ఉన్న విధానంలోనే కొనసాగించాలని కోరారు. ఎన్నికల కమిషన్ తన అధికారాలను దుర్వినియోగం చేస్తూ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఓటర్ల పేర్ల తొలగింపు వెనుక కుట్రలు ఉన్నాయని విమర్శించారు. కేంద్రంలోని మోదీ, అమిత్‌షాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌లోని ఇతర సభ్యులకు ప్రాధాన్యత లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాద పరిరక్షణకు అన్ని ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర సంస్థలపై కేంద్ర ప్రభుత్వం ప్రభావం చూపుతోందని, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హనీఫ్ అహ్మద్, ఆల్ మేవా రాష్ట్ర మాజీ నాయకుడు ఫారుక్ హుస్సేన్, టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎం. ఖలీల్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు గడ్డమీది గోపాల్, ఐద్వా జిల్లా నాయకురాలు వి. పద్మ, ఎన్‌ఎఫ్‌డబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి పద్మావతి తదితరులు ప్రసంగించారు. ధర్నాకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యు డు నల్లవెల్లి కురుమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పి. సురేష్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు సి. వెంకటేష్ అధ్యక్షత వహించారు. సీపీఎం జిల్లా సీనియర్ నాయకుల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. చంద్రకాంత్, రాజ్‌కుమార్, సత్యనారా యణరెడ్డి, మోహన్, కమరలి, జగన్, కురుమూర్తి, పాల్గొన్నారు.

# నవాబుపేటలో నిరుపయోగంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు





### పట్టించుకునే వారేరీ?

### ప్రజల కోసమా.. పశువుల కోసమా? అంటూ మండల ప్రజల ఆవేదన

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నవాబుపేట మండల కేంద్రంలో నేటికీ అసంపూర్తిగానే ఉండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణాలు పూర్తికాక, పూర్తయిన ఇళ్లకు సైతం లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ జరగకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యపై ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజాపూర్, బాలానగర్ ప్రాంతాలపై చూపుతున్న శ్రద్ధ నవాబుపేట మండలంపై ఎందుకు చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయనే విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లలేదా? అని నిలదీస్తున్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు అమలుకు నోచుకోకపోతే పేదలకు నిరాశే మిగులుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇళ్లను పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి

### డాక్టర్ బూర్గుల కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

### విద్యార్థులకు వివిధ పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం..

### గాంధీజీ ఆశయాలు యువతకు మార్గదర్శకం: ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకన్యలిలో..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

స్థానిక డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్), వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, వక్తృత్వం, పాటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గాంధీజీ జీవితం, ఆయన బోధించిన సత్యం, అహింస, పరిశుభ్రత వంటి విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మన ఇంటి నుంచే ఆ మార్పు ప్రారంభం కావాలని సూచించారు.



గాంధీజీ ఆశయాలను యువత తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రను వివరించారు. ఆయన అనుసరించిన సత్యం, అహింస, సేవాభావాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. వేముల శ్రీనివాస్, డా. బి. సదాశివయ్య, వేణు, వాసవి క్లబ్ సభ్యులు జి.పి. ప్రవీణ్, జయ ుప్రకాష్, ప్రసన్న, పద్మావతి, కండె కృష్ణ, అధ్యాపకులు వెంకటయ్య, ఆంజనేయులు, సతీష్ రెడ్డి, సింధూజ, సౌమ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంప్..

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుమ్మల మమత

### జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు అండగా ఉంటాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య):**

సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం, మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సహకారంతో జర్నలిస్టుల కోసం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను గురువారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ మేయర్



గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తల సేకరణలో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ రెసిడెంట్ డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, కాంగ్రెస్ నాయకులు మైత్రి యాదయ్య, వాల్డాస్ ప్రతాప్ గౌడ్, పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సంఘం బాధ్యులు, ఎస్వీఎస్ ఆసుపత్రి వైద్య బృందం, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 12వ సారి రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్..

### యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న స్వచ్ఛంద రక్తదాత..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1 (వార్త వేదిక సూర్య ):**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌కు చెందిన యువ వైద్యురాలు, మెడిసర్కిల్ వ్యవస్థాపకురాలు, ఫైమా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అశ్విని నవదీప్ 12వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ కె.ఎస్. రవికుమార్ సమక్షంలో ఆమె రక్తదానం చేశారు. విద్యార్థి దశ నుంచే క్రమం తప్పకుండా రక్తదానం చేస్తూ వస్తున్న డాక్టర్ అశ్విని నవదీప్ యువతలో రక్తదానంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. రక్తదానం ఆవశ్యకతను ప్రజలకు వివరించడంతో పాటు, యువతను స్వచ్ఛంద రక్తదానం వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ అశ్విని నవదీప్ సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.జాతీయ స్వచ్ఛంద రక్తదాన



దినోత్సవం రోజున 12వ సారి రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్‌ను రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామకృష్ణ, కోశాధికారి లయన్ జి. రమణయ్య, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ శామ్యూల్, మాజీ చైర్మన్ లయన్ నటరాజ్, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, హెచ్. జయరాములు, పుట్టపాగ రఘుపతి, ధర్మరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్




## "స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర సామాజిక బాధ్యతగా కొనసాగాలి

### ఒక గంట స్వచ్ఛత కోసం శ్రమదానం.. మున్సిపల్ పార్క్‌లో ఎఫ్‌సీఐ కార్యక్రమం

### భారత ఆహార సంస్థ నల్గొండ ఏజీఎం (క్యూ సి ) డా. రాఘవేంద్ర సింగ్

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )**

"స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర సామాజిక బాధ్యతగా కొనసాగాలి. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలి" అని భారత ఆహార సంస్థ నల్గొండ ఏజీఎం (క్యూ సి ) డా. రాఘవేంద్ర సింగ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా (ఎస్. హెచ్. ఎస్)--2026 లో భాగంగా "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" కార్యక్రమాన్ని గురువారం నగరంలోని రామ్ నగర్ మున్సిపల్ పార్క్ లో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఒక గంటపాటు శ్రమదానం చేశారు.

పార్క్‌లోని పచ్చిక బయళ్లు, నడక మార్గాల వద్ద పేరుకుపోయిన ఎండిన ఆకులు, చెత్తను సిబ్బంది తొలగించారు. చీపుర్లతో పార్క్ పరిసరాలను శుభ్రం చేసి, సేకరించిన వ్యర్థాలను చెత్త బుట్టల్లో వేసి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు బాబీ నాయక్, సతీష్ రెడ్డి, షాహిద్, అన్షీ, క్రాంతి, అజయ్, జైనేంద్ర కుమార్, రాజు, అనూష, యోగిత, ఆశా, శిరీష , కళ్యాణి , గిరిష్మ, వినూత తదితరులు పాల్గొని శ్రమదానం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అవకాశం కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )**



ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ ఆదేశానుసారం గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ / ( ఎం.పి ఎఫ్ ) మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ... జెడ్పీటీసీ నుండి సిఎం దాకా ఎదగడానికి మాదిగలే అని చెప్పే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో జరిగిన ఎంపీ ఎన్నికల్లోనూ మాదిగలకు అన్యాయం చేశారని, జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు కేవలం ఓటు వేసే యంత్రాల మాదిరిగా చూస్తున్నారని, ఈ అన్యాయాన్ని ఎమ్మార్పీఎస్, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తుందని తక్షణమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో రాజకీయ గుణపాఠం తప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , గిరి మాదిగ , యాదయ్య. మాదిగ, విద్యార్థి నాయకులు శివ, సురేష్ , రంగనాథ్,హేమంత్, కోటేశ్వరరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య )**



పితృ మహాలయ పక్షాలను పురస్కరించుకుని ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓరుగంటి రాములు కుమారుడు ఓరుగంటి వంశీ నేతృత్వంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 10 వరకు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, అవసరమైన వారికి అన్నప్రసాదం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. పితృదేవతల స్మరణార్థం అన్నదానం నిర్వహించడం ద్వారా మానవతా విలువలను చాటుతున్న ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఓరుగంటి వంశీ సేవలను పలువురు అభినందిస్తున్నారు.



# యాదాద్రి భువనగిరి

# అంతమ్మగూడెం, దోతిగూడెం కెమికల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలి

- కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం చెల్లించాలిలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్

**చౌటుప్పల్ అక్టోబర్ 1 వార్తా వేదిక సూర్య** పోచంపల్లి మండలం పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు, రైతాంగం తీవ్ర నష్టాన్ని , అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆ పరిశ్రమలను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సూచించారు. గురువారం పోచంపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమలను ఎత్తివేయా లని, పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలల నుండి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు 11 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించుకుంటూ ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించిన మహా ధర్నకు ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఈ కెమికల్ పరిశ్రమల నుండి వెలువడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ, వ్యర్థాల కారణంగా వాయు, నీటి కాలుష్యం కోర లు చాచిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలు ష్యం వల్ల వ్యవసాయ భూములు, పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పండించిన పంటలు కూడా విషతుల్యంగా మారుతున్నాయని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేతివృత్తులపై ఆధారపడిన వృత్తిదారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వదిలే వాయువుల్లో 12 రకాల ప్రమాదకరమైన రసాయనాలు గాలిలో కలుస్తున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సి.పి.సి.బి.) అధికారులు గుర్తించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కాలుష్య గాలిని పీల్చడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్, చర్మవ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, కిడ్నీ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో స్థానికులకు అవకాశం కల్పించక పోవడం, నష్టపోతున్న రైతులను గుర్తించకపోవడం దారుణమన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న ఈ కెమికల్ పరిశ్రమలను తక్షణమే ఇక్కడి నుండి తరలించాలని, అలాగే కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కాలుష్యం కారణంగా పడావు పడ్డ అన్ని వ్యవసాయ భూములకు పంట నష్టపరిహారం అందజేయాలని, పంటలు, భూములు, భూసారం, నీటి వనరులు మరియు ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి న్యాయమైన పరిహారం అందించాలని అన్నారు. పొల్యూషన్ మరియు రైతుల నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో గ్రామ రైతులకు, ప్రజలకు అవకాశం కల్పించాలని, ప్రజా అభిప్రాయాలను సేకరణ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజల మరియు రైతుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ,



కాలుష్య సమస్యపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో గ్రామ ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, పరిశ్రమల నుండి వెలువడే పొల్యూషన్ అంచనా వేయడానికి పొల్యూషన్ తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో గారికి డిమాండ్లతో కూడిన మెమొరండాన్ని అందించగా వారు ధర్నాను ఉద్దేశించి మాట్లాడు తూ 15 రోజులలోపు రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపడతా మని, రైతులకు జరుగుతున్న నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి రీసర్వే చేయిస్తామని, మిగతా సమస్యలపై జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్ర మా నికి సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం ప్రసాదం విష్ణు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాయగీర్ కిష్టయ్య, సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిల్ల లింగారెడ్డి, మంచాల మధు చౌటుప్పల్ మండలం కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్, సీపీఎం నాయకులు బండారు నరసింహ, ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీనివాస్ బోధస్ వెంకటేష్ కొండే శ్రీశైలం కొంతం సుశీల శ్రీనివాస్ రెడ్డి కాసం వెంకటేశం నేరేడు మహేష్, చీరిక అలివేలు, బత్తుల దాసు పకీరు పెంటా రెడ్డి పకీరు లక్ష్మమ్మ చెరుకు సత్తయ్య అంజయ్య, , సామ జంగారెడ్డి, కల్మూరి బిక్షపతి, నెల్లికంటి జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, రైతులు జి. దామోదర్ రెడ్డి, కే మహేష్, ఆర్ రామిరెడ్డి, ఆర్ ధనలక్ష్మి, వీ రేణుక, జి. రామచంద్రారెడ్డి, ఎం సత్తయ్య, సత్యం, అర్జున్ రెడ్డి, జి మల్లేష్, బి బిక్షపతి, మల్లారెడ్డి, ఎల్లమ్మ, రాకేష్, శ్రీశైలం తో పాటు స్థానిక గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 22వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన

- పనుల నాణ్యతలో రాజీ వద్దు.. త్వరితగతిన పూర్తి చేయాలి: కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



**భువనగిరి టౌన్, అక్టోబర్ 1, వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం ఇందిరానగర్‌లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌తో పాటు ఇతర అభివృద్ధి పనులను మున్సిపల్ డీఈ సాయి లక్ష్మి, ఏఈ రంజిత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నిర్ణీత సమయంలోగా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

## పబ్బు రాజు గౌడ్‌కు పరామర్శ.. వజ్రమ్మకు ఘన నివాళి

- మునుగోడు కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ మాతృమూర్తి మృతి పట్ల

చౌటుప్పల్ మండల రిపోర్టర్ల సంతాపం



**చౌటుప్పల్,అక్టోబర్ 1, వార్త వేదిక సూర్య :** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాతృమూర్తి పబ్బు వజ్రమ్మ మృతి పట్ల చౌటుప్పల్ మండల రిపోర్టర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజు గౌడ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పబ్బు వజ్రమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని చౌటుప్పల్ మండల రిపోర్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్లు పాల్గొని రాజు గౌడ్ కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలి వార్త రిపోర్టర్ కూచిమల్ల భగవంత, తొలి అక్షరం రిపోర్టర్ దోర్నాల గజేందర్, వార్త మిర్రర్ రిపోర్టర్ ఆరుట్ల లింగస్వామి, విశాలాభారతి రిపోర్టర్ తుమ్మల నాగరాజు రెడ్డి, విజయ క్రాంతి రిపోర్టర్ నీళ్ళ శంకర్ పాల్గొన్నారు

# స్వచ్ఛతా హి సేవలో శ్రమదానం



**రామన్నపేట, అక్టోబర్ 1 (వార్తా వేదిక సూర్య ):** స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామపంచాయతీలో గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ శోభారాణి పాల్గొని గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలతో కలిసి శ్రమదానం చేశారు. అనంతరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని కిచెన్ గార్డెన్‌ను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, వీబీజీ రామ్‌జీ పనులను కూడా పరిశీలించారు. సంబంధిత పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఏపీఓ, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు అండగా నిలిచిన ఆరేగూడెం గ్రామస్తులు



**మోత్కూరు, అక్టోబర్ 01 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన ఎడ్ల నవ్య తన భర్త శేఖర్ ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన నవ్య కుటుంబం ఆర్థిక పరిస్థితి దయనీయ పరిస్థితి ఉండడంతో ఆరెగూడెం గ్రామస్తులందరూ నవ్య కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామస్తుల సహకారంతో 55,600 ఆర్థిక సహాయాన్ని గురువారం ఆమె నివాసంలో గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి, స్థానికులు గజ్జి మల్లేశం,నాగుల నరేష్, మహిళా సంఘం సభ్యులు కన్నబోయిన కోమలత, బద్దం సంధ్యారాణి,చేకూరి రాజేశ్వరి, హన్మకొండ హేమలత,అన్నెపు మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి పై దాడి కేసు నమోదు



**బొమ్మలరామారం అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య** ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం తో కేసు నమోదు అయిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఫీల్డ్ ఎంక్వయిరీ కోసం బయటకు వెళ్తున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండం వెంకట్ రెడ్డిని మండల కేంద్రానికి చెందిన బెజ్జంకి వెంకట్ రెడ్డి అతని కుమారుడు మధుమోహన్ రెడ్డిలు ఎం ఆర్ ఐ ని అడ్డగించారు. సదరు వ్యక్తులు తమకు రిపోర్ట్ ఇవ్వడం లేదని, తమ భూమి పట్టా చేయడం లేదని నానా బూతులు తిడుతూ చంపుతామని బెదిరిస్తూ భౌతిక దాడికి పాల్పడినట్టు ఎమ్మారై వెంకట్ రెడ్డి విలేకరులకు తెలిపారు. కాలరు పట్టుకుంటూ, నానా దుర్భాషలు ఆడినట్లు ఎమ్మారై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో ఉండగా ఆటంకం కలిగించినందుకు స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం కు రెవిన్యూ సంఘాల తరుపున ఫిర్యాదు చేయడం జరిగింది. ఎమ్మారై వెంక రెడ్డి పై జరిగిన దాడికి రెవెన్యూ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఓ ప్రకటన లో తెలిపారు. ఎమ్మారై వెంకట్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీశైలం తెలిపారు.

# కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించాలి

- సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్

**భువనగిరి టౌన్ అక్టోబర్ 1 వార్తా వేదిక సూర్య.** ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తొలగించాలని సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తొలగించాలని బోనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ చౌరస్తా వద్ద నిరసన తెలుపడం జరిగింది. దేశంలో అన్ని పార్టీలు కలిసి ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తొలగించాలని అన్ని పార్టీలు కలిసి శాంతియుతంగా కార్యక్రమం తెలియజేస్తుంటే అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సిపిఎం హెచ్చరించింది కేంద్రంలో లో ఎన్ డి ఏ ప్రభుత్వం భాగస్వాములు నోరు మెదపడం లేదు బిజెపికి అనుకూలంగా ఉన్న ఓట్లను మాత్రమే ఉంచి వ్యతిరేకమైన ఇప్పటికీ 13 కోట్ల ఓట్లను ఎస్ ఐ ఆర్ సర్ పేరుతో తొలగించడం దారుణమని అన్నారు. ఈ రాజ్యాంగ విరుద్ధం ఇప్పటికైనా ఎన్నికల కమిషనర్




ఏఈ ని విచారించి తొలగించాలని సిపిఐఎం పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటేరియట్ సభ్యులు కల్లూరి నాగమణి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, పట్టణ నాయకులు ఒల్దాస్ అంజయ్య, దండుగిరి, మన్నె రాజు, దండ అశోక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా నిలవాలి

- గ్రేస్ చిల్డ్రన్ హోమ్‌లో జి. స్మయాన్ జన్మదిన వేడుకలు..

రూ.10 వేల విలువైన క్రీడా సామగ్రి పంపిణీ

**భువనగిరి టౌన్, అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య :** అనాథ పిల్లలకు అండగా నిలిచి, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ కోరారు. భువనగిరి పట్టణంలోని 11వ వార్డు టీచర్స్ కాలనీలో ఉన్న గ్రేస్ చిల్డ్రన్ హోమ్‌లో జి. స్మయాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సుమారు రూ. 10 వేల విలువైన క్రీడా సామగ్రిని పిల్లలకు పంపిణీ చేశారు. స్థానిక కౌన్సిలర్ గంజి శ్రీవాణి గణేష్ రెడ్డితో కలిసి పోత్నక్ ప్రమోద్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలను ఆర్భాటంగా కాకుండా చిల్డ్రన్ హోమ్‌లోని పిల్లల మధ్య నిర్వహించి, వారికి ఉపయోగపడే క్రీడా సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. చిల్డ్రన్ హోమ్‌లోని పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సామగ్రి, పాఠ్యపుస్తకాలు,




నోట్‌బుక్స్ తదితర అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు సహకారం అందిస్తామని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, వారికి తల్లిదండ్రుల స్థానంలో అండగా నిలుస్తున్న పాస్టర్లు, చిల్డ్రన్ హోమ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి పురుషోత్తం, కరిపే నర్సింగ్ రావు, బొక్క రాంబాయి, పడిగెల ప్రదీప్, పాస్టర్లు జాన్ ప్రసాద్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

- గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి
- చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మండలం లోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని మానస విద్యామందిర్ హైస్కూల్ లో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు గాంధీజీ, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణల్లో ముస్తాబై అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి మాట్లాడుతూ... నేటి విద్యార్థులకు గాంధీజీ బోధించిన అహింస, సత్యం, శాంతి మార్గాలు ఎంతో ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకుని, ఉన్నతమైన విలువలను పెంపొందించుకోవాలని, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేలా ఎదగాలని పిలుపునిచ్చారు. దేశభక్తిని చాటేలా ముద్దులొలికే వేషధారణలతో అలరించిన చిన్నారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచిన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్

**భువనగిరి టౌన్ అక్టోబర్ 1, వార్త వేదిక సూర్య :**యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నట్లు శాంతి కుమార్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం, బెడ్లు, పరుపులు, తాగునీరు, మరుగుదొడ్లు, దోమల నివారణకు కిటికీలకు జాలీలు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట నూతన భవనాలను నిర్మించాలని అన్నారు. బాలుర, బాలికల హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించి, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు తమ చదువును



కొనసాగించేందుకు ప్రభుత్వ హాస్టళ్లపై ఆధారపడుతున్నారని, వారి సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని శాంతి కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు చెరుకు లక్ష్మీ సాయి, శ్యాగ జాను, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేత



**తుంగతుర్తి, అక్టోబర్ 1 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చౌల్లరామారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మెట్టు భాస్కర్‌రెడ్డి గురువారం రూ. 20 వేల నగదు ను డిప్యూటీ తహసీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతతో పాటు, కార్యాలయ కార్యకలాపాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మందుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతే సేవా స్వచ్ఛత హి సేవ




**తుర్కపల్లి మండల్ 01: (వార్త వేదిక సూర్య) :** "శుభ్రతేసేవా" "శుభ్రతే సేవా"అంటూ (స్వచ్ఛత హి సేవా) ఇందులో ప్రజలందరూ కలిసి పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని యాదాద్రి భువనగిరి జిల్లా నాబార్డు ఐఐవీ ఝాన్సి రాణి పిలుపునిచ్చారు. స్థానిక పిలుపు సంస్థ గొల్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన "స్వచ్ఛ హి సేవా",అవినీతి నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ ధనావత్ రమేష్ నాయక్ ,ధర్మారం సర్పంచ్ దిరావత్ రజిని సురేందర్నాయక్ , రామటరీజినాయక్ తండ సర్పంచ్ బానోతు సతీష్ కుమార్ నాయక్ గ్రామపంచాయితి సర్పంచు లు,పిలుపు వ్యవస్థాపకులు. యం.జనార్ధన్ మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల జాగురూకత కలిగి ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ కమిటీ చైర్మన్ రాజయ్య, పల్లె పహాడ్ వాటర్షెడ్ చైర్మన్ పొంగల బాలకృష్ణ, రైతు నేస్తం అధ్యక్షులు గూడ రాజిరెడ్డి, పిలుపు సిబ్బంది,యాదాద్రి ఫీూా డైరెక్టర్లు 50 మంది రైతులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 135 || శుక్రవారం || అక్టోబర్ 2, 2026



# యాదాద్రి భువనగిరి

## తిరుమలగిరి అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్



**బొమ్మలరామారం అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య :** పోషణ మాసం కార్యక్రమాలలో గురువారం మండలంలోని తిరుమలగిరి అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి సిడిపిఓ శైలజ మాట్లాడుతూ తల్లులకు పోషణ పోషకాహారం పైన అవగాహన కల్పించడం జరిగింది అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ కవిత కుమార్ ఉప సర్పంచ్ ప్రీతి సుభాష్ వార్డు మెంబర్ శోభ గ్రామ కార్యదర్శి రవికుమార్ గారు సూపర్వైజర్ పుష్ప అంగన్వాడీ టీచర్ ఉమా,ఆశా వర్కర్ గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

## మైలారం కింది తండాలో ప్రత్యేక గ్రామసభ



**బొమ్మల రామారం అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య :**బొమ్మలరామారం మండలంలోని మైలారం కింది తండా లోగురువారం వి బి జి రాంజీ ఉపాధి హామీ పనుల గురించి గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటేష్ మాట్లాడుతూ సోషల్ మ్యాప్ మరియు విలేజ్ రిసోర్స్ మ్యాప్ ద్వారా గ్రామస్తులకు ఉపాధి కూలీలకు 375 రకాల పనుల గురించి అవగాహన కల్పించడం జరిగింది . గ్రామ తండాలో గిరిజనుల కనుగుణంగా వారి అభివృద్ధి కోసం ఉపాధి హామీ పనులలో గుర్తించి ఆ దిశగా గిరిజనులకు జీవనోపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఏపీఓ శ్రీలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి అర్చన, ఉపాధి కూలీలు మరియు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చందుపట్ల పిఎసిఎస్ సంఘ గత పాలకవర్గ అవినీతి అక్రమ లపై విచారణ జరిపిస్తాం

**- పిఎసిఎస్ చైర్మన్ జిలుగు సతీష్ పవన్**



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య:** చందుపట్ల ప్రాథమిక సహకార సంఘ గోదాము ఆవరణ లో చైర్మన్ జీలుగు సతీష్ పవన్ అధ్యక్షతన జరిగింది. 2026–27 అర్ధ వార్షిక మహాసభ కార్యక్ర మంలో జీలుగు సతీష్ పవన్ గారు మాట్లాడు తూ సంఘంలో రుణమాఫీ అర్హులైన రెండు లక్షల లోపు ఉన్న సభ్యులకు సభ్యులకు రుణ మాఫీ ప్రయత్నం చేయుటకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపా రు. అదేవిధంగా సంఘ ంలో మహాసభకు హాజరైన సహకార శాఖ జిల్లా బ్యాంక్ అధికారి నాగార్జున మాట్లాడుతూ సంఘంలో ఎఫ్ పి ఓ కి సంబంధించిన అప్పు మంజూరు చేయుటకు కృషి చేస్తున్నట్టు ఎస్ బి ఐ బ్యాంకులో ఫ్రీజ్ చేసిన అకౌంటును విడుదల చేశారని ఎఫ్ పిఓ ద్వారా సంఘం అభివృద్ధికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమములో చిన్నం ఉప్పలయ్య , శ్రీమతి మాటూరి నవనీత – నల్ల భక్తమ్మ – , సుర్వి కృష్ణ, శ్రీ సిలువేరు నరేష్ ఎల్, పాక వెంకటేశం, నల్లమాసు శివ రాజు , అంగడి బుచ్చయ్య , సురుపంగ రవి – , పెద్దిటి సుమీలమ్మ , వడ్డే నరేష్ , దంతూరి సత్తయ్య సంఘ పరిధిలోని ఎని మిది గ్రామాల సర్పంచులు చందుపట్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి కంకల లలిత, ముస్త్రాలపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గంటేపక హేమలత, పాండు, వీరవెల్లి గ్రామ సర్పంచ్ తోటకూర శంకరయ్య రామచంద్రపురం గ్రామ సర్పంచ్ కొలను రవికల మాజీ ప్రజాప్రతినిధులు ఎంపిటిసి బొక్క కొండల్ రెడ్డి, మాయ బాల్ నర్సయ్య , కంకర కిష్టయ్య , ఆదినారాయణ , నానం కృష్ణ , చిన్న వెంకటేశం, పిట్టల వెంకటేశం, శ్రీశైలం సోకం రాజశేఖర్, చిన్నం రవి కుమార్ , గౌర మధు, సిరికొండ లక్ష్మీ నరసింహ సంఘ రైతు సభ్యులు పాల్గొన్నారు.

## రిక్రూట్‌మెంట్ దరఖాస్తుల పరిశీలన

**రామన్నపేట: అక్టోబర్ 1, (వార్తా వేదిక సూర్య)** రామన్నపేట ప్రాజెక్టు కార్యాలయాన్ని జిల్లా సంక్షేమ అధికారి చిలుకూరి శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి అందిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు పరిధిలోని కార్యకలాపాలు, సిబ్బంది పనితీరు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి, సీడీపీఓ వెంకటరమణ, ఏసీడీపీఓ పారిజాత, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభమైన

# సి.ఎంఆర్ షాపింగ్ మాల్



**వనస్థలిపురం అక్టోబర్ 1 వార్తా వేదిక సూర్య**

నాణ్యత, విస్తృతమైన కలెక్షన్లు, వినియోగదారుల సంతృప్తి కి ప్రాధాన్యతనిస్తూ ముందుకుసాగుతున్న సి. ఎం.ఆర్ షాపింగ్ మాల్ గురువారం వనస్థలిపురంలో తన నూతన షోరూం ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవంతో వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలకు సరికొత్త అనుభూతి ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీనటి మీనా క్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై నూతన షోరూం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా స మావేశంలో ఆమె మాట్లాడుతూ.. సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్‌లోని చీరల కలెక్షన్లు తనకు ఎంతో నచ్చాయని, తాను కూడా క్రమం తప్పకుండా సి.ఎం.ఆర్ లో షాపింగ్ చేస్తుంటానని అన్నారు. ఇక్కడ లభించే విభిన్నమైన డిజైన్లు కలెక్షన్ల పట్ల తనకున్న అభిరుచిని ఆమె వెల్లడించారు. వనస్థలిపురం ప్రజలకు తన పై ఎంతో అభిమానం ఉందని, తనకు వనస్థలిపురం ప్రజలంటే ఎంతో ఇష్టమని ఆమె పేర్కొన్నారు. అనంతరం వేదిక పై నృత్యం చేస్తూ ప్రేక్షకులను అలరించారు. దీంతో ప్రారంభోత్సవ వేడుక ఉత్సాహభరితంగా మారింది. నూతనంగా ప్రారంభమైన సి. ఎం.ఆర్ షాపింగ్ మాల్ లో చీరలు, సంప్రదాయ దుస్తులు, పురుషులు, మహిళలు చిన్నారుల వస్త్రాలతో పాటు విభిన్నమైన ఫ్యాషన్ , లైఫ్ స్టైల్ కలెక్షన్లు అందుబాటులో ఉ న్నాయి. అన్ని వయసుల వారికి, కుటుంబ సభ్యులందరికీ ఒకే చోట విస్తృతమైన షాపింగ్ సౌకర్యాన్ని అందించేలా మాల్ ను రూపొందించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకట రమణ మాట్లాడుతూ..వినియోగదారులకు నాణ్యమైన ఉ త్పత్తులను,ఆకర్షణీయమైన ధరలను అందించడం తో పాటు ప్రతి షాపింగ్ ను ఒక మధురమైన అనుభూతి గా మార్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. విని యో

గ దారు ల

ఆద

రణ తో

మరి న్ని ప్రాం

తాలకు తమ సేవల

ను విస్తరిస్తూ ముందు కు

సాగుతున్నామని తెలిపారు . ప్రారం

భోత్సవ కానుకగా ప్రింటెడ్ క్రేప్ శారీ కేవలం

రూ. 89 లకే అందిస్తూ మరెన్నో అద్భుతమైన ఆఫర్లను అన్ని కేటగిరీస్ లో అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవం లో తొలి కొనుగోలుదారుగా కృష్ణ యాదవ్ నిలిచారు. వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ నూతన షోరూం ను సం దర్శించి, విస్తృతమైన కలెక్షన్లను ఆస్వాదిం చాలని సి. ఎం.ఆర్ యాజమాన్యం ఆహ్వానించింది. ఈ కార్య క్రమంలో సిఎంఆర్

గ్రూప్ చైర్మన్ మావూరి వెంకట రమణ , డైరెక్టర్ మావూరి బాలాజీ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీ, ఆల్ ఇండియా ప్రొ ఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లారెడ్డి, ఎల్ బి నగర్ బిజెపి ఇంచార్జి సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి , ల్యాండ్ లార్డ్ మాజీ కౌన్సిలర్, యాద గిరి గుట్ట బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాద వ్, షోరూం యజమాని కృష్ణ యాదవ్ , పాల్గొన్నారు.

## సమస్యలు తల ఎత్తకుండా ధాన్యం కొనుగోలు జరగాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), అక్టోబర్ 1 వార్త వేదిక సూర్య:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, సివిల్ సప్లైస్, వ్యవసాయ, సహకార, మెప్మా తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా లో జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సజా వుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నా రు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొను గోలు కేంద్రంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తూకం పరికరాలు తదితర సామగ్రి అందుబా టులో ఉ ండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత, ధాన్యం రవాణాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల న్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు తరలిం చిన వెంటనే దిగుమతి చేసుకునేలా సంబంధిత అధికా రులు సమన్వ యం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్లు, నీడ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్‌లో నమోదు చేసి, సంబంధిత రికా ర్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించా రు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహి ంచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైట్‌లో అవసరమైన పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపా రు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయ ంతో పనిచేస్తూ, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లైస్ డీఎం హరికృష్ణ, సివిల్ సప్లైస్ అధికారి రోజారాణి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థులు




**రామన్నపేట ( వార్త వేదిక సూర్య) అక్టోబర్ 1 :** రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. 28,29 తేదీలలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొని అండర్ 14, విభాగంలో ఎస్.ప్రణీత, వి. మానస, ఎం. శరణ్య, పి. అమరనాథ్, అండర్ 17 విభాగంలో పి. నిషిత, ఎస్. అక్షిత, పి. నితిన్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, పి ఈ టి కల్పన ను కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు

## చాడలో ఘనంగా శ్రమదానం

**- పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్న సర్పంచ్ ఆకుల శ్రీను**

**- స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**మోటకొండూరు, (వార్త వేదిక సూర్య):–** 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని చాడ గ్రామంలో భారీ ఎత్తున శ్రమదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ స్వయంగా పాల్గొని పారిశు ద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచ్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు అత్యుత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా గ్రామంలోని ప్రధాన వీధులను, పరిసరాలను శుభ్రం చేసి శ్రమదానం ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో నిరంతరం భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**